సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం 20 నవంబర్ 2023 పేజీలు 8

# మోడీ సహాయంతో తెలంగాణపై మళ్లీ ఆంధ్ర పెత్తనానికి కుట్రలు..

**ఈ సంకేతాలన్నీ తెలంగాణపై ఆంధ్ర శక్తుల పెత్తనానికే..**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. తస్మాత్ జాగ్రత్త...**

**మంటికి పోయిన మన ఇంటోడు కేసీయారే కావాలి..**

**తెలంగాణ ఆయన చేతుల్లోనే సల్లగా ఉండాలె..**

**భీమ్‌గల్ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన**

**మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి...**





నిజామాబాద్, నవంబర్ 19( సూర్య న్యూస్)ప్రాణ త్యాగాలతో, చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ సాధించిన తెలంగాణ ఏర్పాటును తల్లిని చంపి బిడ్డను బ్రతికించారని ప్రధాని మోడీ ప్రశ్నించారని,స్వయంగా ఆయనే పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ పై విషం కక్కారని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి, బీఆరెస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సహాయంతో ఆంధ్ర శక్తులన్ని తెలంగాణ పై పెత్తనం చేసేందుకు పాత రోజులు మళ్లీ తెచ్చేందుకు కుట్రలు పన్నుతున్నాయని.. ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని మంత్రి కోరారు. ఆదివారం బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలోని సుదర్శన్‌నగర్ తాండ, సంతోష్‌నగర్ తాండ, జాగిర్యాల, కుప్కల్, కుప్కల్ తాండలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిజెపి అధికారం లోకి వస్తే తానే సి.ఎం అని చెప్పుకుంటున్న కిషన్ రెడ్డి .. ఆనాడు తెలంగాణా ఉద్యమం కోసం రాజీనామా చేయమంటే పారిపోయాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చంద్రబాబు శిష్యుడు అని,తెలంగాణ ఏర్పడ్డాక 11 రోజులు అన్నం తినలేదన్న పవన్ కళ్యాణ్ బీజేపీ సహకారంతో తెలంగాణ లో అడుగు పెట్టిండని గుర్తు చేశారు. ఇవన్నీ కూడా తెలంగాణ లో మళ్ళీ ఆంధ్ర శక్తులు చేయబోయే పెత్తనానికి సంకేతాలు అని మంత్రి వేముల స్పష్టం చేశారు. కాంగ్రెస్ కి అధికారం కట్టబెడితే ఢిల్లీకి తెలంగాణ ను అప్పగిస్తారని,బిజెపి కి అధికారం అప్పగిస్తే గుజరాత్ కి అప్పగించేస్తారన్నారు.అదాని, అంబానీలు వచ్చి మన భూములు లాక్కుంటారని మంత్రి హెచ్చరించారు. తెలంగాణ పచ్చగా మారి ఇక్కడి ప్రజలంతా బాగుపడుతున్న సందర్భాన్ని ఆంధ్ర శక్తులు చూడలేకపోతున్నారని ఆయన అన్నారు. వరిధాన్యం సాగులో దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో తెలంగాణ ఉందని, గతంలో ఆంధ్రలో ఈ విధంగా సాగయ్యేదని, ఇప్పుడు అంతకు మించి ఇక్కడ సాగవుతున్న సందర్భాన్ని మంత్రి గుర్తు చేశారు. నియోజకవర్గంలో తాను వేయించిన డబుల్ రోడ్లు దండిగా పండిన ధాన్యంతో కల్లాలుగా వాడుకుంటున్నారని అన్నారు. తెలంగాణ ఇలా పచ్చగా ఉందనే వారికి కళ్లు మండుతున్నాయని, ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని కోరారు మంత్రి ప్రశాంత్ రెడ్డి. మంటికి పోయిన ఇంటోడే కావాలని, తెలంగాణ కేసీఆర్ చేతుల్లోనే పదిలంగా ఉంటుందని, మరింత అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని ఆయన అన్నారు. గిరిజన తాండలను పంచాయతీలుగా మార్చి వారి తాండలను వారే పాలించేలా చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. గిరిజన తాండలకు సైతం రోడ్లు వేయించానని ఎక్కడా లేని విధంగా కోటి రూపాయలతో తీజ్ భవనాలు, సేవాలాల్ ఆలయాలకు నిధులిచ్చానన్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో మండల మరియ స్థానిక గ్రామ.నాయకులు, కార్యకర్తలు,గ్రామాల.ప్రజలు,మహిళలు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఈ పదేళ్ళలో ఏం జరిగింది అనేది ప్రజలు ఆలోచన చేయాలి



.. బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడ టౌన్, నవంబర్ 19 (సూర్య మేజర్ న్యూస్): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏమిటో బాన్సువాడ నియోజకవర్గం ప్రజలు ఒకసారి ఆలోచించాలని బి.ఆర్.ఎస్ పార్టీ బాన్సువాడ ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయన శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు నస్రుల్లాబాద్ మండలం రాములుగుట్ట తాండా, మైలారం, మీర్జాపూర్, బీర్కూరు మండలం వీరాపూర్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ప్రచార సభలలో పోచారం మాట్లాడుతూ 1994 లో మొదటిసారి %మీరూా% గా పోటి చేసినప్పుడు ఎన్నికల ప్రచారంలో చూసిన స్పందన మళ్ళీ ఇప్పుడు 2023 లో చూస్తున్నా. అనుమానం లేదు. మనం బంపర్ మెజారిటీతో గెలుస్తున్నాం అని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక కేసీఆర్ నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రంగాలలో దేశంలోనే ఆదర్శంగా నిలిచింది.ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి.పంట

మిగతా 2వ పేజీ లో...

## సీఎం కేసీఆర్ దళిత బంధు పేరుపై దళితను మోసం చేశారు...





**నగర కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ.**

నిజామాబాద్, నవంబర్ 19 (సూర్య న్యూస్)సీఎం కేసీఆర్ దళితులను దళిత బంధు పేరుపై మోసం చేశారు దళితుల మధ్య సమస్యలు సృష్టించారు.నిజామాబాద్ పట్టణంలోని 28.50.డివిజన్ భవాని నగర్ చౌరస్తా వద్ద కార్నర్ మీటింగ్ లో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అర్బన్ అభ్యర్థి మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ ఎన్నికల ప్రచారం చేశారుఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూబిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే దళిత బందు వచ్చింది.వారి వద్ద నుండి కూడా 30% కమిషన్ తీసుకుని ఇచ్చారు.బీసీ బందు మైనార్టీ బందులో కూడా అవినీతి జరిగింది.సాక్షాత్తు సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేలను పిలిచి వారిని మందలించడం జరిగింది. మీ అందరి చిట్టా నా వద్ద ఉంది దళిత మైనార్టీ బీసీ బందు లో 30% కమిషన్ తీసుకున్నారని ఇది ప్రజల సొమ్ము అవినీతి చేసిన వారిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారిపై చర్యలు తీసుకుంటాంపట్టణంలో ఏ గల్లికి వెళ్లిన ప్రజలందరూ సమస్యలతో సతమతమవుతున్నారు డ్రైనేజీ సమస్యలతో దోమల పెడద ఎక్కువై అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం అభివృద్ధి చేశామంటున్నారు వాళ్లు అభివృద్ధి చెందారే తప్ప పట్టణం మాత్రం అభివృద్ధి కాలేదు.బిజెపి ఏమో అబద్ధాలు చెబుతూ మాయమాటలు చెప్పి యువతను రెచ్చగొట్టి

మిగతా 2వ పేజీ లో...

# తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఈ పదేళ్ళలో ఏం జరిగింది అనేది ప్రజలు ఆలోచన చేయాలి





పెట్టుబడి కోసం రైతులకు రైతుబంధు ఇస్తున్నాం అన్నారు. 24 గంటల నాణ్యమైన కరంటు సరఫరా చేస్తున్నాం. విత్తనాలు, ఎరువులకు కొరత లేదు. రెండు పంటలకు సాగునీరు అందిస్తున్నాం. రైతులకు ఇబ్బందులు లేకుండా, ప్రవేటు వ్యాపారస్తుల చేతిలో మోసపోకుండా గత పది సంవత్సరాలుగా రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నాం. దురదృష్టవశాత్తు రైతు మరణిస్తే ఆ కుటుంబానికి అయిదు లక్షల రూపాయల రైతుబీమా అందిస్తున్నాం అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు, పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి మేనమామ లాగా కేసీఆర్ గారు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం ద్వారా లక్షా నూటపదహార్ల ఆర్థిక సహాయం ఇస్తున్నాం. బలం కోసం గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నాము. డెలివరీ తరువాత తల్లి బిడ్డలకు అవసరమైన వస్తువులతో కేసీఆర్ కిట్ అందిస్తున్నామన్నరు. దేశంలో 46 లక్షల మంది పేదలకు ఆసరా పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. 57 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం కూడా తెలంగాణ అని పేర్కొన్నారు. బాన్సువాడ నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయ ఆధారితం. జనాభాలో 90 శాతం మంది రైతు కుటుంబాలకు చెందిన వారు ఉన్నారు. నేను రైతునే, నాగలి దున్ని పంటలు పండించాను. రైతుల కష్టాలు తెలుసు అన్నారు. నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి బధ్యానాయక్ రాథోడ్ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్ దళిత బంధు

### పేరుపై దళితను మోసం చేశారు...

వాళ్ళ భవిష్యత్తును నాశనం చేస్తుంది యువతను రెచ్చగొట్టి ఎన్నికల్లోలబ్ధి పొందడం కాదు. ఉపాధి ఉద్యోగ విద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించాలికేంద్రంలో 10 సంవత్సరాల నుండి అధికారంలో ఉండి ఏం అభివృద్ధి చేసారో చెప్పండి. ప్రజల సొమ్ము దోచుకోవడం తన మిత్రులైన ఆదానీ అంబానీలకి పంచడం వాళ్లు బాగుపడ్డారు తప్ప దేశ ప్రజలు గాని తెలంగాణ ప్రజలు గాని బాగుపడలేదు. కాంగ్రెస్ మాత్రం మేము గెలిస్తే అభివృద్ధి చేస్తాం పేదలను ఆదుకుంటాం అని చెబుతోంది కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అన్నారు.

# సొంతగూటికి చేరుకున్న సొసైటీ డైరెక్టర్



పిట్లం,నవంబర్19,(సూర్య మేజర్ న్యూస్) ప్రాథమిక సహకార సంఘం పిట్లం డైరెక్టర్ డాకురి వెంకట్ రెడ్డి భారతీయ జనతా పార్టీ నుండి ఆదివారం జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోట లక్ష్మికాంతరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇంతకుముందు ఆయన జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరుణ తార ఆధ్వర్యంలో బిజెపి లో చేరారు..ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంబిగే హన్ మండ్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి,బొడ్ల రాజు,జొన్న మోహన్ రెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రచారానికి అనూహ్య స్పందన







పిట్లం,నవంబర్19,(సూర్య మేజర్ న్యూస్) మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో జోరుగా బీ అర్ఎస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహిస్తుంది. ఆదివారం మండలపరిధిలోని చిన్నకోడపగల్,రాంపూర్,అల్లాపూర్, కొరన్పల్లి, పారడ్పల్లి,అన్నారంకలన్,సిద్దాపూర్,కారేగాంగ్రామాల్లో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్ షిండే తరుపున నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ,ఎమ్మెల్యే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. సంక్షేమాన్ని చూసి ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేయాలని అన్నారు. భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ ప్రచారంలో ఆయా గ్రామాల సర్పంచ్లు,సొసైటీ ఛైర్మెన్లు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బిజెపి విస్తృత ప్రచారం...

పిట్లం,నవంబర్19,(సూర్య మేజర్ న్యూస్) మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆదివారం బీజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అరుణతార ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి అరుణతార మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రజలకు మేలు చేసే మేనిఫెస్టో ను విడుదల చేసింది అని అన్నారు. సుస్థిర పాలన డబుల్ ఇంజన్ పాలనతోనే సాధ్యం అని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంకు అందిస్తున్న వివిధ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ప్రచారంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మీ ఆశీర్వాదమే నా గెలుపుకు నాంది...... కాంగ్రెస్ అభ్యర్థి రవీందర్ రెడ్డి.



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 19 (సూర్య మేజర్ న్యూస్ ): మీ ఆశీర్వాదమే నాగెలుపుకు నాంది అని, ఎన్నికల ఓటింగ్ వరకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తున్నారని, ప్రజలందరూ కాంగ్రెస్ తోనే సంక్షేమము సాధ్యమవుతుందని, హస్తం గుర్తుకు ఓటేయాలని ఏనుగు రవీందర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని తండా వాసులు తమ వంతుగా ఎన్నికల ఖర్చు నిమిత్తం రవీందర్ రెడ్డి కి నగదు అందజేశారు. వారికి కృతజ్ఞతలు తెలియజేసిన రవీందర్ రెడ్డి, తండా వాసులతో కలిసి స్వర్గీయ ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఆయన ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ, పేదోడి కష్టం తెలుసనని, వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్నారు. తెలంగాణ ఏర్పడి తర్వాత నియోజకవర్గంలో ప్రజలు అనుభవిస్తున్న బాధలు తెలుసుకున్నా అన్నారు. ఎన్నికలతో వారి బాధలు తీరిపోతాయని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఒక్క ఓటరు ఆలోచించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజల జీవితాలకు వెలుగులు వస్తాయని ఆయన అన్నారు . కాంగ్రెస్ మేనిఫెస్టో 6 గ్యారెంటీల గురించి ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల పాల్గొన్నారు.

# ప్రచారంలో జోరు పెంచిన భరాస



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 19(సూర్య మేజర్ న్యూస్): ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ప్రధాన పార్టీలు ప్రచారంలో జోరు పెంచాయి. ఆయా పార్టీ ల అభ్యర్థులు నియోజకవర్గంలోని గ్రామాలు పర్యటిస్తూ, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారాలతో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అభ్యర్థులు ఎవరి పని వారు చేసుకుంటుండగా, ఆయా పార్టీలకు చెందిన, ద్వితీయ శ్రేణి నేతలు తమ తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రచారాలు ముమ్మరం చేశారు. తమ తమ పార్టీల అభ్యర్థులను గెలిపించుకోవడానికి స్థానిక నేతలు ఎవరికి తోచిన విధంగా వారు ప్రచారం చేస్తున్నారు. కిరాణా షాపులు, హోటల్లు, దర్జీ షాపులు, మార్కెట్లు, మటన్ షాపులు ఇలా ఏ ఒక్కటి వదిలిపెట్టడం లేదు. ప్రధాన పార్టీ అభ్యర్థుల బంధువులు, సోదరులు, వారి కుటుంబీకులు ప్రచారాల పాల్గొంటూ పార్టీల బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు. ఆదివారం బాన్సువాడ మండలంలోని పలు గ్రామాల్లో ఆయా పార్టీల అభ్యర్థుల తరపున ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. భరాసా అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నేతలు ఆయా కాలనీలో ప్రచారం చేశారు. బాన్సువాడ ఎంపీపీ నీరజ వెంకటరామిరెడ్డి మండలంలోని బుడ్మి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. బాన్సువాడ అభివృద్ధి ప్రదాత పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు చాటుకోవాలని ఆమె ఓటర్లను కోరారు. రాష్ట్రం లోనే నియోజకవర్గం అభివృద్ధి విషయంలో ఐదో స్థానంలో ఉందని, ప్రజలందరూ ఇది గమనించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బాన్సువాడ నియోజకవర్గం శరవేగంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకం అందని, గ్రామం, కుటుంబం లేదన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అందించిన గొప్ప నాయకుడు శ్రీనివాస్ రెడ్డి అని ఆయనకు ఓటు వేసి కృతజ్ఞతలు చాటుకోవాలన్నారు. బాన్సువాడ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే, కారు గుర్తుకు ఓటు వేసి శీనన్నను గెలిపించుకుంటేనే సాధ్యమవుతుంది అన్నారు. వయసు పైబడినప్పటికి యువకుడిలా పనిచేసే నేతలు అరుదని, ఆ కోవలోకి శ్రీనివాస్ రెడ్డి వస్తారని ఆమె పేర్కొన్నారు . శీనన్నకు ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్టేనని ఆమె ఓటర్లకు వివరించారు. ప్రతిపక్షాల కళ్ళు బొల్లి మాటలు నమ్మి ప్రజలు తప్పుదారి పట్టవద్దని సూచించారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రి పదవులు , స్పీకర్ పదవి చేపట్టిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీ కట్టబెట్టడానికి నియోజకవర్గం ప్రజలందరూ సంసిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక నేతలు నాందేవ్, రుక్మిణి, కమురుద్దీన్, జగన్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం



కామారెడ్డి, నవంబర్ 19, సూర్య : కామారెడ్డి పట్టణంలోని శుభం ఫంక్షన్ హాలులోఆదివారం దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం బిఆర్ఎస్ ప్రతినిధుల మద్దతు ఆహ్వానం మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిప్ప దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... దివ్యాంగుల డిమాండ్ల %ు% సంక్షేమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పంచాయతీ నుండి పార్లమెంటు వరకు రాజకీయ రిజర్వేషన్ బిల్లు తేవాలని, అఖిల పక్షలకు వినతి పత్రాన్ని అందచేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర దివ్యాంగుల, వయో వృద్ధుల ఛైర్మన్ వాసుదేవరెడ్డి హాజరయ్యి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుర్ర బాల్ రెడ్డి, పంగ ఈశ్వర్, గాడి నర్సింలు, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## పోచారం గెలుపు కోసం..... కూతురు, కోడలు.



బాన్సువాడ టౌన్, నవంబర్ 19(సూర్య మేజర్ న్యూస్): బాన్సువాడ భరాసా అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం ఆయన కుటుంబ సభ్యులు సైతం ప్రచార కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. బాన్సువాడ అభివృద్ధి ధ్యేయంగా ప్రజాసేవ చేస్తున్న శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆదివారం పోచారం కుమార్తె, కోడలు సోనిరెడ్డి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. బాన్సువాడ పట్టణంలోని పలు కాలనీలో ప్రచారం నిర్వహించారు. స్వార్థం లేని వ్యక్తిగా పేరుగాంచిన శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి కృతజ్ఞత చాటుకోవాలన్నారు. గుడిసెలో ఉన్నవారికి పక్కా ఇల్లు కట్టించిన శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేయాలన్నారు. పేదల సంక్షేమ మే బాధ్యత అన్నట్టుగా వారి కోసమే ఆయన పని చేస్తున్నారని ఓటర్లకు వివరించారు. బాన్సువాడ పట్టణంతోపాటు నియోజకవర్గంలో 11వేల గృహాలు నిర్మించి నిరుపేదలకు అండగా నిలిచారన్నారు. ఇల్లు లేని నిరుపేద ఉండకూడదని, ప్రతి ఒక్కరికి పక్కా గృహాల నిర్మాణానికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్న శ్రీనివాస్ రెడ్డికి ఓటుతో మనమేంటో తెలియజేయలన్నారు. రికార్డు స్థాయి మెజార్టీ కట్టబెట్టి కృతజ్ఞతలు చాటుకోవాలన్నారు. బాన్సువాడ నియోజకవర్గం శరవేగంతో అభివృద్ధి చెందిందంటే పోచారం కృషి వెలకట్టలేనిది అన్నారు. పదివేల కోట్ల రూపాయలకు పైగా ఈరోజు నియోజకవర్గం లో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. పల్లె పల్లెలో సిసి రోడ్లు, మెటల్ రోడ్డు, ఇంటింటికి తాగునీరు వస్తుందంటే అది పోచారం కృషేనని అన్నారు. భరాసా ప్రభుత్వం లోనే పేదలకు మేలు జరిగిందని, మళ్లీ అదే ప్రభుత్వానికి మనం అధికారం కట్ట పెట్టాలని వారు ఓటర్లకు సూచించారు. ఓటర్లకు ఓటు ఎలా వేయాలి వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్ లింగమేశ్వర్, స్థానిక నేతలు కనుకుంట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పార్టీ.. బిఆర్ఎస్ పార్టీ కమిషన్ పార్టీ....తోట లక్ష్మి కాంతారావు



**- బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలో భారీ చేరుకలు..**

**- ఆరు నెలలు నాగమడుగు పథకం పూర్తిచేస్తా..**

**- ఆరు గ్యారెంటీ కార్డు ప్రజల్లో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ..**

పెద్ద కొడప్గల్ నవంబర్ 19 సూర్య :-కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పార్టీ అని టిఆర్ఎస్ పార్టీ కమిషన్ పార్టీ అని జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తోట లక్ష్మీకాంతరావు పేర్కొన్నారు.. ఈ సందర్భంగా మండలంలోని బేగంపూర్, కాస్లాబాద్ వడ్లం, పెద్ద దేవి సింగ్ తాండాలో ఎన్నికల ప్రచారం ఆదివారం రోజు భారీ ప్రజల సమక్షంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నుండి బేగంపూర్ గ్రామానికి చెందిన 100 మంది తోట లక్ష్మీకాంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆవహించారు. వడ్లం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దత్తు, మాజీ ఉప సర్పంచ్ తో కలిసి సుమారు 25 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు... అనంతరం ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. కానీ కెసిఆర్ కుటుంబ పాలన చేస్తున్నారని పేర్కొన్నారు. జుక్కల్ నియోజకవర్గం లో ఈ గ్రామానికి కూడా సరైన రోడ్డు మార్గాలు లేవని 15 సంవత్సరాల ఇలాంటి అభివృద్ధి కూడా జరగలేదని తెలిపారు. 9 సంవత్సరాల టిఆర్ఎస్ అరాచకా ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలను కోరారు. అనంతరం వడ్లం గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆరు నెలల లోపు నాగమడుగు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షలు, కౌలు రైతులకు 12000, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని మేనిఫెస్టోను విడుదల చేసిందని పేర్కొన్నారు. హన్మంత్ షిందే కర్ణాటకలో రెండు ఫామోజులు కట్టుకున్నారని, ఇస్కో మాఫియా తో ప్రజల సొమ్మును దోచుకున్నారని, ఏ ఒకరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి మీ భవిష్యత్తు పిల్లల భవిష్యత్తుకు సేవ చేసుకునే భాగ్యం ఇవ్వాలని టిఆర్ఎస్ పార్టీలో భారీ ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమంలో చెందిన సర్పంచులు ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజామాబాద్ అర్బన్ స్వతంత్ర అభ్యర్థి కన్నయ్య గౌడ్ ఆత్మహత్య...?

కంటేశ్వర్ నవంబర్ 19 ( సూర్య న్యూస్ )నిజామాబాద్ అర్బన్ స్థానం నుంచి పోటీచేస్తున్న స్వతంత్ర అభ్యర్థి యమగంటి కన్నయ్యగౌడ్ నిజామాబాద్ పట్టణంలోని సాయినగర్‌లో నివాసం ఉంటున్న కన్నయ్య ఆదివారం ఉదయం ఇంట్లోనే ఉరేసుకున్నారు.ఆది గమనించిన కుటుంబసభ్యులు ఆయన ను ప్రభుత్వ దవాఖానకు తరలించారు.అయితే అప్పటికే ఆయన మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.కాగా, కన్నయ్యగౌడ్ మొబైల్‌ను దుండగులు హ్యాక్



చేసి బెదిరించారని,ఆయనకు సంబంధించిన మార్ఫింగ్ వీడియోలు పంపి వేధింపులకు గురిచేశారని పోలీసులు తెలిపారు.దీంతో ఆయన మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారని చెప్పారు.నిజామాబాద్ అర్బన్ స్థానం నుంచి అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ తరపున బరిలో నిలిచారు....

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు





ఇందూరు బినవంబర్ 19 (సూర్య న్యూస్)నిజామాబాద్ నగరం లోని అన్ని డివిజన్ లలో ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు,డివిజన్ ఇంచార్జ్ లు మరియు కార్యకర్తలు...బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల గెలుపు కోసం నిజామాబాద్ నగరంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, నాయకులు ప్రచారం నిర్వహించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యం లో బి.ఆర్.ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు ఎమ్మెల్యే గణేష్ బిగాల నాయకత్వంలో నిజామాబాద్ నగరం జరిగిన అభివృద్ధి ని ప్రజలకు వివరించి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## సొంతగూటికి చేరిన వార్డ్ మెంబెర్



రుద్రూర్, నవంబర్ 19 (సూర్య న్యూస్ ) : రుద్రూర్ మండలంలోని రాయకూర్ క్యాంప్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు గత మూడు రోజుల కింద ఏనుగు రవీందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే అయితే కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు, నాయకుల తీరు నచ్చక తిరిగి ఆదివారం బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్, ఆరీఫ్, అబ్దుల్ రావ్, అక్తర్, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

## డిష్ పల్లి మండలండిష్ పల్లి మండలం ప్రసాద్

## నిర్వహించిన భూపతిరెడ్డి



ఇందూరు, నవంబర్ 19 (సూర్య న్యూస్)డిచ్పల్లి మండల్ ధర్మారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎజెండ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తున్న డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి

# బీజేపీ మేనిఫెస్టో చూశాక బిఆర్ఎస్ కాంగ్రెస్‌లకు వణుకుపుట్టింది







### బీజేపీ అభ్యర్థిధన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్, నవంబర్ 19 (సూర్య న్యూస్) నిజామాబాదు నగరం లోని 06 వ డివిజన్ వినాయక నగర్ హనుమాన్ జంక్షన్ నుంచి బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న విడుదల చేసిన మేనిఫెస్టో చూశాక కాంగ్రెస్,, బిఆర్ఎస్ నాయకుల కి వణుకు పుట్టింది అన్నారు బీజేపీ ఇచ్చినా మాట నిలబెట్టుకుంటుంది అన్నారు దానికి పసుపు బోర్డు ప్రకటన, అయోధ్య రామమందిర నిర్మాణం,అన్నారు నిన్నటి మేనిఫెస్టో లో డిగ్రీ విద్యార్థుల కు ఉచిత ల్యాప్ టాప్,వృదుల్లకు ఉచిత కాశి, అయోధ్య యాత్ర, పుట్టిన ఆడపిల్లలకు 2లక్షల డిపాజిట్, ఉజ్వల యోజన వారికీ ఉచితంగా 4 సిలెండర్ లు, సంవత్సరానికి 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, ఇండ్లు లేని నిరుపేదలకు ఉచితంగా ఫ్లాట్స్ మరియు ఇండ్లు లేని వారికి పక్క ఇండ్లు ఇవ్వడం ఇవ్వన్ని చుసిన తరువాత పేదల కు ఒక నమ్మకం కలిగింది అన్నారు బీజేపీ మాట ఇచ్చిన తరువాత తప్పదు అన్నారు ఉచిత విద్య, వైద్యం మీద ద్రుష్టి పెట్టాము అని అన్నారు ప్రజలు బిఆర్ఎస్ కాంగ్రెస్ లను ఓడించాలని అన్నారు ఒక్కసారి బీజేపీ ప్రభుత్వానికి అవకాశం ఇస్తే బీజేపీ అభివృధి చేసి చూపిస్తుంది అన్నారు కేంద్రంలో మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమన్ని కోరుకుంటుంది అన్నారు ఒక్క నగరం లో కమలం పువ్వు కు ఓటేసి నన్ను భారీ మెజార్టీ తో గెలిపించాలని అన్నారు ఈ సందర్భంగా కాలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని హరితిలతో స్వాగతం పలికారు కాలోని సభ్యులు భారీ గజమాల తో సన్మానించారు ఎటు చుసిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో కొత్త వేణు, శ్రీనివాస్,ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, పంచారెడ్డి లింగం,న్యాలం రాజు,కార్పొరేటర్లు బంటు వైష్ణవి, పంచారెడ్డి లావణ్య,సుక్క మధు,వనిత శ్రీనివాస్, ప్రవళిక శ్రీధర్, ఇందిరా వినోద్, మాస్టర్ శంకర్, ఇల్లేందుల మమతా ప్రభాకర్, మెట్టు విజయ్, ఎర్రం సుదీర్,ఇప్పకాయల సుమిత్ర కిషోర్ ,నాగోళ్ళ లక్ష్మి నారాయణ బీజేపీ నాయకులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన నాయకులు



వేల్పూర్, నవంబర్ 19 (సూర్య న్యూస్)కేసీఆర్ జనరంజక పాలన ,నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఈ రోజు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక..వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి..

పార్టీలో చేరిన వారిలో

వేల్పూర్ మండలం కుకునూర్ గ్రామ కాంగ్రెస్ వాది, గ్రామ కాంగ్రేస్ పార్టీ ప్రెసిడెంట్ వార్డు మెంబర్ దుర్గేన రాము మరియు కార్యకర్తలు రాజపాల్,

రాజేష్,మహేందర్,అరుణ్,కళ్యాణ్,రఘు,పవన్,మారుతి,సమంత్, భార్గవ్,అశోక్,వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీలో చేరిక..

మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం.సభ్యులుబిఆర్ఎస్ పార్టీలో చేరికపాలెం గ్రామానికి చెందిన కుర్మా సంఘం సభ్యులు బిఆర్ఎస్ పార్టీలో చేరికగోన్ గొప్పుల గ్రామానికి చెందిన ఎస్.టి తండా యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరికరామన్నపేట గ్రామానికి చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక..భీంగల్ మండలం సంతోష్ నగర్ తండా గ్రామ పంచాయతీ గిరిజన సోదరులు,మహిళలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన రజక సంఘం యువకులు సభ్యులు చేరిక..

ఏకగ్రీవ తీర్మానం..

వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన ఆర్య వైశ్య సంఘం సభ్యులు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గారిని కలిసి ఎలక్షన్ లో మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసి..తీర్మానం కాపీని మంత్రి కి అందజేశారు..ఈ సందర్భంగా మంత్రి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు..

# డెంటిస్ట్ కెరీర్ కు ఉన్నత మార్గాలు...


సమాజంలో దంత సమస్యలు పెరుగుతున్న కొద్దీ... ప్రస్తుతం డెంటిస్ట్ (దంత వైద్యం) కెరీర్.. జనరల్ సర్జన్‌లకు ఏమాత్రం తీసిపోకుండా సాగుతోంది.
%ద్ణుజత్ఖ్రు%దీంతో బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్ (బీడీఎస్) కోర్సులో చేరాలనుకునే విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. దంత సమస్యలు పెరగడం, డిమాండ్‌కు సరిపడా డెంటిస్టులు అందుబాటులో లేకపోడంతో బీడీఎస్‌కు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో.. డెంటిస్ట్‌గా మారేందుకు అందుబాటులో ఉన్న కోర్సులు.. ప్రవేశాలు.. ఉన్నత విద్య.. దంత వైద్య రంగంలో కెరీర్ స్కోప్‌పై స్పెషల్ ఫోకస్...

బైపీసీ విద్యార్థులు నీట్ ద్వారా బీడీఎస్ కోర్సులో చేరొచ్చు. బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్(బీడీఎస్) కోర్సును పూర్తి చేసినవారు దంత సంబంధిత వ్యాధులకు చికిత్సలను అందిస్తారు. వీరిని డెంటిస్ట్‌లుగా వ్యవహరిస్తారు. డెంటిస్ట్‌లు దంతవ్యాధుల నుంచి సంరక్షణ, దంత క్షయం, పళ్ల మధ్య ఖాళీలు, చిగుళ్ల సమస్యలు, దంతాల సర్దుబాటు, కృత్రిమ దంతాలు అమర్చడం వంటి సేవలు అందిస్తారు.

బీడీఎస్ :
కోర్సు వ్యవధి ఐదేళ్లు. ఇందులో ఏడాదిపాటు ఇంటర్న్‌షిప్ ఉంటుంది. నాలుగేళ్ల కోర్సు తర్వాత ఇంటర్న్‌షిప్ ప్రారంభమవుతుంది. ఇంటర్న్‌షిప్‌లో విద్యార్థులు హౌస్ సర్జన్‌గా పనిచేయాల్సి ఉంటుంది. ఈ దశలో కాలేజీకి అనుబంధంగా ఉన్న లేదా నిర్దేశించిన హాస్పిటల్‌లో సీనియర్ డాక్టర్ పర్యవేక్షణలో విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచుకుంటారు. హౌస్ సర్జన్సీలో మూడు నెలలుపాటు గ్రామీణ ప్రాంతాల్లోని శాటిలైట్ క్లినిక్స్‌లో పని చేయాల్సి ఉంటుంది.


బోధించే అంశాలు..
అనాటమీ, హ్యూమన్ ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ అండ్ న్యూట్రిషన్, డెంటల్ అనాటమీ, ఎంబ్రియాలజీ అండ్ ఓరల్ హిస్టాలజీ, జనరల్ పాథాలజీ అండ్ మైక్రోబయాలజీ, డెంటల్ మెటీరియల్స్, జనరల్ అండ్ డెంటల్ ఫార్మాకాలజీ అండ్ థెరపెటిక్స్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఓరల్ పాథాలజీ అండ్ మైక్రోబయాలజీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ, ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ తదితర సబ్జెక్టలను బోధిస్తారు.

ఇంటర్న్‌షిప్ :
ఇంటర్న్‌షిప్‌లో భాగంగా విద్యార్థులు వివిధ రకాల పంటి సమస్యలతో బాధపడుతున్న పేషెంట్లను కలుస్తారు. తద్వారా ఒక వ్యాధికి సంబంధించి అకడెమిక్‌గా నేర్చుకున్న విషయాలు, లక్షణాలను వాస్తవ పరిస్థితుల్లో గుర్తించడం, సదరు వ్యాధికి గురైన రోగులకు సీనియర్లు అందిస్తున్న చికిత్స తీరును పరిశీలించడం ద్వారా పూర్తిస్థాయి డెంటిస్ట్‌కు కావాల్సిన సామర్థ్యాలను అలవరచుకుంటారు. బీడీఎస్ తర్వాత ఉన్నత విద్య పరంగా మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జన్(ఎండీఎస్) కోర్సు అందుబాటులో ఉంది.




ఎండీఎస్ :
బీడీఎస్ పూర్తి చేసిన వారు మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జన్(ఎండీఎస్) కోర్సు చదివేందుకు అర్హులు. ఇందులో పలు స్పెషలైజేషన్‌స ఉంటాయి. అవి.. ఓరల్ పాథాలజీ అండ్ మైక్రోబయాలజీ, ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ, కన్జర్వేటివ్ డెంటిస్ట్రీ అండ్ ఎండోడెంటిక్స్, పెన్‌డోడెంటిక్స్ అండ్ ప్రివెంటివ్ డెంటిస్ట్రీ, ఆర్థోడెంటిక్స్ అండ్ డెంటో ఫేషియల్ ఆర్థోపెడిక్స్, పరియోడెంటిక్స్, ఓరల్ అండ్ మ్యాక్సిల్లోఫేషియల్ సర్జరీ తదితరాలు. ఎండీఎస్ తర్వాత ఆసక్తి ఉంటే పీహెచ్‌డీ కూడా చేయొచ్చు.

ప్రవేశాలు :
దేశవ్యాప్తంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)–యూజీలో సత్తా చాటడం ద్వారా బీడీఎస్ కోర్సులో ప్రవేశాలను సొంతం చేసుకోవచ్చు. అలాగే నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్(ఎన్‌బీఈ) నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)–పీజీలో ప్రతిభ చూపి ఎండీఎస్ కోర్సులో ప్రవేశించొచ్చు.



కెరీర్ అవకాశాలు..
బీడీఎస్ పూర్తి చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో అవకాశాలు ఉంటాయి. ప్రైవేట్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్/హౌస్ స్టాఫ్‌గా కెరీర్ ప్రారంభించొచ్చు. తర్వాత అర్హత, అనుభవం ఆధారంగా.. సీనియర్ డాక్టర్, చీఫ్ మెడికల్ ఆఫీసర్/రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ (ఆర్ఎంఓ) వంటి హోదాలు పొందొచ్చు. ప్రభుత్వ రంగానికి సంబంధించి పీహెచ్‌సీ, జనరల్ హాస్పిటల్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, జిల్లా ఆస్పత్రుల్లో డెంటల్ సర్జన్‌గా కెరీర్ ప్రారంభమవుతుంది. అనుభవం, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఉంటాయి. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లోని మెడికల్ సర్వీసెస్‌లో కూడా డెంటిస్ట్‌లు అవకాశాలు సొంతంచేసుకోవచ్చు. దీంతోపాటు సొంతంగా ప్రాక్టీస్‌ను ప్రారంభించొచ్చు. మెడికల్ సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలు, పరిశోధన సంస్థల్లో అవకాశాలు ఉంటాయి. టీచింగ్‌పై ఆసక్తి ఉన్నవారు బోధనా రంగంలో స్థిరపడొచ్చు. మెడికల్ కాలేజ్/ఇన్‌స్టిట్యూట్‌లలో క్లినికల్ అసిస్టెంట్/క్లినికల్ ట్యూటర్‌గా కెరీర్ ప్రారంభించవచ్చు.

నైపుణ్యత ఉండాలి...
నైపుణ్యతపైనే దంత వైద్యుల కెరీర్ ఆధారపడి ఉంటుంది. కాబట్టి విద్యార్థులు కోర్సులో చేరిన తొలిరోజు నుంచే థియరీతోపాటు క్లినికల్ నాలెడ్జ్‌పై ఎక్కువగా దృష్టిపెట్టాలి. సబ్జెక్ట్‌పై పట్టు పెంచుకోవాలి. తద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నైపుణ్యతను పెంచుకోవడమే ధ్యేయంగా క్లినికల్ స్కిల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.



ఇంటర్‌నషిప్‌లో నిరంతరం వార్డుల్లో పర్యటించి వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న పేషెంట్లను పరిశీలించాలి. తద్వారా క్లినికల్ నాలెడ్జ్ పెరుగుతుంది. నైపుణ్యత అలవడుతుంది. వృత్తిలో భాగంగా రోగులతో మాట్లాడటం, వారిలో నమ్మకం కలిగించడం ప్రధానం. కాబట్టి విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలి. డెంటిస్ట్‌గా రాణించాలంటే ఎండీఎస్ కోర్సు చేయడం తప్పనిసరి.

ఈ స్కిల్స్ తప్పనిసరి :
సేవా దృక్పథం, ఓర్పు, ఆత్మ విశ్వాసం, ఏకాగ్రత
దృఢ చిత్తంతో వ్యవహరించగలగడం
నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం
కమ్యూనికేషన్ స్కిల్స్
కష్టపడే మనస్తత్వం
కొత్త విషయాలను నేర్చుకోవాలనే ఆసక్తి

## పిల్లలతో నిండిపోయి కలకలలాడుతున్న లక్కీ ట్రేడ్ ఎగ్జిబిషన్....





కంటేశ్వర్ నవంబర్ 19 ( సూర్య న్యూస్ )నిజామాబాద్ నగరంలోని లక్కీ ట్రేడ్ ఎగ్జిబిషన్ నవంబర్ 19వ తేదీన ఆదివారం పిల్లలతో కలకలలాడుతు నిండిపోయాయి.లక్కీ ట్రేడ్ ఎగ్జిబిషన్ మేనేజర్ సురేష్, ఆర్గనైజర్ అల్తాఫ్ ఖాన్ మాట్లాడుతూ..ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 10:00 వరకు పిల్లలు పెద్దలు సాయంత్రం పూట ఆహ్లాదకరంగా ఆడుకోవడానికి చిన్నపిల్లలకు రైడ్స్,వాటర్ బోర్డ్,మినీ కార్, బౌన్సర్ జంపింగ్,చాలా వెరైటీలు ఉన్నాయి.పెద్దవారికి జాయింట్ వీల్,బ్రేక్ డాన్స్ కొలంబస్,డ్రాగన్,మొదలుకొని విదేశాల నుంచి ప్రముఖ దుకాణాలు అన్ని స్టాల్స్ కూడా గేమ్స్ గాని చాలా వెరైటీస్ షాపులు కూడా నగర ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చాం మని తెలిపారు.ఈ ఒక్క అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎగ్జిబిషన్ మేనేజర్ సురేష్ కోరారు.

## సర్పంచ్ దాడి



బీబీపేట్(సూర్య )మండలం లోని జనగామ గ్రామ సర్పంచ్ పాత రాజు పై ఆదివారం ఉదయం బారాస పార్టీ చెందిన ఆకుల రాములు ,ఆకుల ప్రవీణ్ భౌతిక దాడి చేశారు . ఈ దాడికి రాజకీయ కక్షలేనని ,తమ కాంగ్రెస్ పార్టీ నాయకులను ,వర్గీయులను ప్రలోభపెట్టి బారాస పార్టీ లోకి వేళ్ళని కారణంగా ఇలా భౌతిక దాడులకు పాల్పడుతున్నారని సర్పంచ్ పాత రాజు మీడియా ముందు ఆరోపించారు. ఆదివారం ఉదయం ఎనిమిదిగంటలకు ఇంటి దగ్గర ఉన్న విషయం తెలుసుకుని పై వ్యక్తులు దాడి చేశారని ,స్థానిక పోలీసులకు వివరిస్తుండగానే దాడి చేసిన పైన పేర్కొన్న వ్యక్తులు పోలీసుల సాక్షిగా హఠాత్తుగా వచ్చి మరోసారి దాడి చేసే ప్రయత్నం చేశారు.ఘటన జరిగిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరుకుని దాడిని తీవ్రంగా ఖండించారు .ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశాంతంగా జరుపుకోవాల్సిన ఎన్నికల సమయంలో తనపై బారాస నాయకులు కక్ష సాధింపుగానే వ్యవహరిస్తున్నారని సర్పంచ్ రాజు వివరించారు. అంతేకాక నాకు ప్రాణా హాని ఉందని తెలిపారు.

# పోచారం మీ అవినీతిపై మాట్లాడితే తప్పేంటి.







### భారతీయ జనతా పార్టీ బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణ....

నిజామాబాద్ ,నవంబర్ 19 (సూర్య న్యూస్) కేంద్రం ఇచ్చిన బీద ప్రజల కొరకు ఇచ్చిన ఆవాస యోజన డబ్బును, మీ కార్యకర్తలకు, మీ తొత్తులకు డబుల్ బెడ్ రూమ్ రూపంలో ఇచ్చింది వాస్తవం కాదా!...

అభివృద్ధి అంటే ఇసుక తరలించటం అనుకున్నావా....

నీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేసిన ద్రోహం మాట్లాడదామా....

నరేంద్ర మోడీ రాష్ట్రానికి ఇచ్చిన రూపాయ లెక్కలు మాట్లాడదామా...

నరేంద్ర మోడీ రాష్ట్ర ప్రభుత్వానికి పేద ప్రజల కొరకు ఆవాస యోజన పథకం కొరకు ఇచ్చిన డబ్బులను తెలంగాణ ప్రభుత్వం డబల్ బెడ్ రూముల రూపంలో తమ కార్యకర్తలకు తమ తొత్తులకు ఆ ఇండ్లు కేటాయించింది వాస్తవం కాదా అని భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణ పోచారం శ్రీనివాస్ రెడ్డికి సవాల్ విసిరారు.

ఆదివారం నాడు మోస్రా, చందూరు మండలాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని, సహజ వనరులను దోచుకోవటమే లక్ష్యంగా పనిచేశారని అన్నారు . బాన్సువాడ నియోజకవర్గంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇసుకను తరలించటమే అభివృద్ధా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం లో ప్రభుత్వం చేసిన తప్పులను ప్రశ్నించే అధికారం ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు .అందుకే తెలంగాణ ప్రజలను దగా చేసిన కెసిఆర్ ప్రభుత్వము చేసిన మోసాలను మాట్లాడటానికి ముందుకు వస్తారా అని సవాలు విసిరారు.

ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల తర్వాత ఎవరు ఎక్కడ ఉంటారు



### - ఓటు వేసే ముందు ఆలోచించండి

### - అనునిత్యం ప్రజల మధ్య ఉండే మనిషికి ఓటు వేయండి

### - కామారెడ్డి నియోజకవర్గ బి ఎల్ ఎఫ్ అభ్యర్థి సిరిగాద సిద్ధిరాములు

ఎన్నికలు అయిపోయిన తర్వాత ఎవరు ఎక్కడ ఉంటారు అనేది ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచించుకోవాలని కామారెడ్డి నియోజకవర్గ బి ఎల్ ఎఫ్ అభ్యర్థి సీరిగాధా సిద్ధిరాములు అన్నారు.. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బిబిపేట రోడ్డు సోలో మండల కేంద్రం ఇంటింటికి తిరుగుతూ ప్రజల కోసం పాటుపడుతున్న బి ఎల్ పి, బిఎల్ఎఫ్ పార్టీలు ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని కార్మికుల, కర్షాకుల పక్షాన ఉండే కార్మిక నాయకులకు ఓటు వేసి గెలిపించాలనీ ఆయన కార్మికులను కర్షకులను కోరారు. ఎన్నికల సమయంలో ఎవరెవరో వస్తారని, ఎన్నికలలో ఓట్ల లబ్ధికోసం మాయలు చేసే వారిని నమ్మదన్నారు. అవసరం ఉన్నా లేకున్నా పేద ప్రజల కోసం పాటుపడుతున్న తనకు, బిఎల్ఎఫ్ గుర్తు అయిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మీ ఓట్లే కాకుండా మీ దగ్గరి బంధువుల, స్నేహితుల, ఓట్లను సైతం వేయించాలన్నారు. నేను గెలిస్తే నా ఇంటి తలుపులు మీకోసమే ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. నన్ను మీరు కలిసేందుకు వస్తే మధ్యవర్తలను కలవాల్సిన అవసరం ఉండదని, మరోసారి మీకు గుర్తు చేస్తున్నామన్నారు. ఈ ప్రచారంలో రాష్ట్ర నాయకులు ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఈ రోజు కార్యక్రమం లో,బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు, యం, ఆంజనేయులు, బిఎల్ఎఫ్ కామారెడ్డి అభ్యర్థి జీవిత భాగస్వామి, సిరిగాద సబిత, బిఎల్ఎఫ్, బిఎల్ పి,కామారెడ్డి జిల్లా నాయకులు, గంగామణీ, శ్యామల, దర్మారెడ్డి, రఘుపతి రెడ్డి, క్రైవార్ నగేష్, శాంతమ్మ, సైనాజ్, రాజాశేఖర్, సిద్దమ్మ, బీబీ పేట్, మండల నాయకులు, చంద్ర కాంత్ రెడ్డి, నాంపల్లి, స్వామి, బాబు,నందు,సిరిగాద భూమయ్య, తదితరులు 100,బిఎల్ఎఫ్, బిఎల్ పి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తరం మారుతున్నది...

# స్వరం మారుతున్నది

సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీ (సీఎస్‌డీఎస్) అనే దిల్లీ సంస్థ జర్మనీకి చెందిన కొన్రాడ్ అడెన్యూర్ స్టిఫ్టంగ్‌తో కలిసి 19 రాష్ట్రాల్లో ఓ అధ్యయనం చేసింది. దీని కోసం పల్లెలు, పట్టణాలు, నగరాల్లోని 19 నుంచి 34 ఏండ్ల లోపు వయసున్న 6,122 మందిని 80 ప్రశ్నలడిగి సమాధానాలు సేకరించారు. యువత ఆలోచనలు.. ఆశయాలు.. ఆందోళనలు పేరుతో నివేదిక వివరాల్ని వెల్లడించారు. ఇందులో 38 శాతం యువత భారత్‌లో పూర్తిగా స్వేచ్ఛాయుత ఆధునిక సమాజం రావాలని కోరుకుంటుండగా.. 37 శాతం మంది భారతీయ సంప్రదాయానికి ఓటేశారు. మిగతావారు ఎటూ తేల్చుకోలేకపోయారు. వీటితో పాటు మరెన్నో ఆసక్తి కరమైన అభిప్రాయాలను యువత వెల్లడించారు. అవేంటో తెలుసుకుందాం...

మొహమాటాల పరదాలు తొలగుతున్నాయి. సిగ్గు, బిడియం చిన్నబోతున్నాయి.. ప్రేమ.. పెండ్లి.. రాజకీయం.. టాపిక్ ఏదైనా కుండ బద్దలు కొట్టి మరీ తమ మనసులోని భావాలను స్వేచ్ఛగా వెల్లడిస్తున్నారు యువత. పోలింగ్ బూత్‌కి వెళ్ళి ఓటేయాలంటే బద్ధకించే వారు సైతం రాజకీయాలపై లోతైన విశ్లేషణలు చేస్తున్నారు. మాటలు తూటాల్లా ఉన్నా.. చేతలు సూటిగా ఉన్నా.. ఆధునికతపై మోజు పడుతున్నా... సంప్రదాయాల్నీ వదలట్లేదు.. స్మార్ట్‌ఫోన్లతో నిత్యం దోస్తీ చేసేవారే పెద్దల మాటల్నీ గౌరవిస్తాం అంటున్నారు... పార్టీల్లో.. పబ్బుల్లో హుషారుగా గెంతులేసేవారు మొత్తానికి మేం చెప్పిందే చేస్తాం... చేసేదే చెబుతాం అంటున్నారు. మన కుర్రజనం మనస్తత్వం మారుతోంది. 'సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్' దేశవ్యాప్తంగా చేసిన అధ్యయనంలో ఈ వివరాలన్నీ వెల్లడయ్యాయి.



**నిర్ణయాల్లో కచ్చితత్వం** :మహానగరంలోని ఓ షాపింగ్ మాల్. జీన్స్ ప్యాంట్, మోడ్రన్ టాప్‌లో ఆధునికతకు అచ్చమైన ప్రతిరూపంలా ఉన్న ఓ అమ్మాయి సందడి చేస్తోంది. ప్రేమ, పెండ్లి, సహజీవనంపై నీ అభిప్రాయమేంటని సర్వే ప్రతినిధులు అడిగారు. ప్రేమ పెండ్లి తప్పు కాదంది. అమ్మాయి, అబ్బాయికి నచ్చితే సహజీవనంలో తప్పేంటని నిలదీసింది. తాను మాత్రం పేరెంట్స్ చూసిన అబ్బాయినే పెండ్లాడతానని కచ్చితంగా చెప్పేసింది. నాకెలాంటి భర్త కావాలో నాకన్నా అమ్మానాన్నలకే ఎక్కువ తెలుసన్నది ఆ అమ్మాయి నమ్మకం. ఇలా నగరాల్లో పుట్టి పెరిగినా పెద్దల మాటకు విలువ ఇచ్చే వారున్నారు. పల్లెటూరు పోరగాళ్లైనా పాశ్చాత్య పోకడలు పోయే వారికి కొదవేం లేదు. సంప్రదాయం, ఆధునికతల సంగతి అటుంచితే పల్లె, పట్నం అనే తేడా లేకుండా ఈ తరానికి తమకేం కావాలో స్పష్టంగా తెలుసు. 'ఏడెనిమి దేండ్ల కిందట ఇలాంటి పరిస్థితి లేదు. రాజకీయం, సహజీవనం వంటి కొన్ని విషయాల్లో యూత్ నోరు విప్పడానికే ఇష్టపడేవారు కాదు. ఇప్పుడు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు' అంటారు అధ్యయనంలో కీలక పాత్ర పోషించిన వారు.

**సూటిగా చెబుతున్నారు** : యువతకి ఇష్టమైన ప్రేమ, పెండ్లి, సరదాలు... ఇలాంటి వాటిపైనే కాదు రిజర్వేషన్ల ఎత్తివేత, ఇతర మతాల మనోభావాల్ని దెబ్బతీసే సినిమాలపై నిషేధం, కులాంతర వివాహాల్లాంటి వివాదాస్పద అంశాలపైనా ఈ సారి యువత నిర్భ యంగా, పరిణతితో కూడిన అభిప్రాయాలు వెల్లడించారు. సహజీవ నంలాంటి విషయాల్లో అయితే బిడియం వదిలి తాము చెప్పదల చుకున్నదేదో సూటిగా చెప్పేశారు. సామాజిక మాధ్యమాలు, మీడియా, సమాజంపై అవగాహన పెరగడం, పుట్టిపెరిగిన వాతావరణం... ఈ మార్పునకు కారణాలెన్నో.

**ఆశావహ దృక్పథంతో** : యువత మొదట్నుంచీ రాజకీయాలకు దూరం. ఓటు వేయాలంటే బద్ధకం. ముఖ్యంగా పట్టణ, నగర ప్రాంతాల్లో ఈ పరిస్థితి తీవ్రం. కొద్దికాలంగా పరిస్థితి మారుతోంది. కాలేజీ కుర్రకారు సైతం రాజకీయాల్ని బాగానే ఒంట పట్టించుకుంటున్నారు. రాజకీయ వ్యవస్థ అవినీతిమయం అయిందనే మాట చెబుతూనే మార్పు ఆరంభమైందనే ఆశావాహద ృక్పథంతో ఉన్నారు. ఈ సర్వేలో 51 శాతం మంది తాము దేశ, రాష్ట్ర రాజకీయాల్ని బాగా గమనిస్తామని సెలవిచ్చారు.గతం కన్నా ఇది 16 శాతం ఎక్కువ. హౌమో సెక్సు వాలిటీ, మత్తు పదార్థాల వాడకంపైనా నిస్సంకోచంగా మాట కలిపారు.

**మనమూ ఓ అడుగు వేద్దాం...**

ఎవరికి మాత్రం ఆనందంగా వుండాలని వుండదు. ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని ఆనందంగా గడపాలనుకుంటారు. అయితే ఆ ఆనందం కేవలం మన వరికే పరిమితం చేసుకుంటే సరిపోదు. మన స్నేహభావాన్ని, ప్రేమని మన కుటుంబం వరకే పరిమితం చేయకుండా మన చుట్టూ వున్న సమాజాన్ని కూడా మనలో ఓ భాగం చేసుకుని ఎలా ఆహ్వానిద్దాం! ఆందరూ బాగుండాలి అందరూ బాగుండాలని అనుకుంటేనే మనమూ ఎప్పటికీ బాగుంటామనేది గుర్తు పెట్టుకోవాలి.

- మన దగ్గర ఏముంటే దానినే మిగతా వారికి పంచగలం. మన కుటుంబం, మన సమాజం ఆనందంగా ఒకే వ్యవస్థలా ఉండాలంటే.. ఇవి రెండూ మనకు సంభంధిచినవే అనే భావన మనలో ఉండాలి.
- మనందరం జీవితంలో ఎన్నో సందర్భాలలో ఇబ్బందులు ఎదుర్కొంటాం. అలాగే భావోద్వేగాలకు లోనవుతాం. ఆవేశంతో ఆ సమయాలలో మనం మాట్లాడే మాటలు కానీ, మనం చేసినటువంటి చేష్టలు గానీ సరియైనవి కావని తరువాత మనస్తాపం చెందుతూ ఉంటాం.
- మనం మన మనసునూ, ఆలోచనలనూ, భావాలనూ ఎలా నిగ్రహించవచ్చు అనేది తెలుసుకోవాలి. పిల్లలకు, యువతకు నేర్పించాలి. దీనితో పాటే కోపాన్ని ప్రతికూల భావోద్వేగాలను ఎలా అధిగమించాలి, ఎప్పుడు కావాలంటే అప్పుడే ఎలా వదిలించుకోవచ్చు అనేది కూడా తెలుసుకోవాలి.
- ఆవేశంలో క్షణికమైన నిర్ణయాలు కాకుండా పరిస్థితులకు అనుగుణంగా సరియైన నిర్ణయాలు తీసుకునే శక్తి యుక్తులను సమకూర్చుకోవాలి.
- ప్రేమోద్వాగాలను ఎల్లప్పుడూ తాజాదనంతో, జీవిత కాలం ఉంచుతూ, క్షణికమైన భావోద్వేగాలకు లోను కాని విధంగా జీవితాన్ని హాయిగా ఆనందకరంగా అందరితోనూ గడపాలి.
- ఒత్తిడిని ఎలా అధిగమించగలమో తెలుసుకొంటే మనం పరిసర పరిస్థితులను సరిగ్గా అర్థం చేసుకోవడమే కాకుండా మన చుట్టూ ఉన్న వారితో ఎలా మెలగాలో, వారిని ఎలా గౌరవించాలో తెలుసుకోగలం. దీంతో ఎదుటి వారు మనకూ గౌరవమర్యాదలు ఇస్తారు.

## 24వ వారం ఉత్సాహంగా స్వచ్ఛకాలనీ కార్యక్రమం. .





ఆర్మూర్, నవంబర్ 19( సూర్య న్యూస్)ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 24వ ఆదివారం స్వచ్ఛ కాలనీ, సమైక్య కాలనీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, కాలనీ వాసులు కాలనీలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న మురుగు కాలువలను శుభ్రం చేశారు. పారలు, కర్రలతో మురుగు కాలువలో నిండిన పూడికను, వ్యర్థాలను, ప్లాస్టిక్ కాగితాలను తొలగించి నీరు ప్రవహించేలా చేశారు. రోడ్ల పక్కన ఉన్న చెట్ల కొమ్మలను కట్టర్ తో కత్తిరించారు. రోడ్లపై చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించారు. దాదాపు గంట పాటు నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గోసికొండ అశోక్, ప్రధాన కార్యదర్శి బి.కమలాకర్, కోశాధికారి సత్యనారాయణ గౌడ్, కార్యదర్శులు కొంతం రాజు, సాయన్న, ఆలయ కమిటీ కోశాధికారి ఎర్ర భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బారసా నాయకుల ప్రచారాలు



రాజంపేట నవంబర్ 19 సూర్య న్యూస్కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు మద్దతు ఇవ్వాలని కోరుతూ కామారెడ్డి మండలంలోని లింగాయపల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేస్తున్నారు.

## కాంగ్రెస్ ముమ్మర ప్రచారం



రాజంపేట నవంబర్ 19 సూర్య న్యూస్ రాజంపేట మండలంలోనిసిద్ధాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పార్టీ చూపిస్తూ ఇంటింటికి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్మోహన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నదిమి తండా గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్. సీనియర్ నాయకులు యాదగిరి జైపాల్.బన్సీలాల్ .అనిల్ గౌడ్ యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ భవన్ లో ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం లో పాల్గొన్న జమీర్ అహ్మద్ ఖాన్....





నిజామాబాద్, నవంబర్ 19 (సూర్య న్యూస్) కాంగ్రెస్ భవన్ నందు నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు కర్ణాటక మంత్రివర్యులు జమీర్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు తహేర్ బిన్ హందన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ చేసిన సంస్కరణలు గాని దీర్ఘకాలిక ఆలోచనలు గాని దేశం ఈనాడు ప్రపంచ స్థాయిలో నిలవడానికి కీలకంగా మారాయని వారు అన్నారు.అదేవిధంగా రాజభరణాల రద్దు, 1966లో రూపాయి మూల్య న్యూనీకరణ, 1969లో బ్యాంకుల జాతీయకరణ లాంటి నిర్ణయాలతోపాటు దేశంలో పంటల ఉత్పత్తిని పెంచడానికి హరిత విప్లవం, పేదరిక నిర్మూలన కై గరీబీ హటావో నినాదం, 20 సూత్రాల పథకము లాంటి ప్రజాకర్షక పథకాలు చేపట్టి దేశ ప్రజల అభ్యునతికి,దేశం అభివృధి చెందే ఆలోచనలు చేసిందని అన్నారు.ఇందిరాగాంధీ మరణించిన కూడా ఎప్పుడికి ప్రజల్లో గుండెల్లో వుండే నాయకురాలి,ఇందిరా గాంధీ అంటే శాశ్వత ముద్ర అని వారు అన్నారు.దేశ యువకులు ఆమె ఆలోచనలను ఆశయాలను ముందుకు తిస్కువెళ్ళలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్,రంబుపాల్,జావేద్ అక్రమ్,సంతోష్,విజయలక్ష్మి,పంచరెడ్డి చరణ్,బొబ్బిలి రామకృష్ణ,విజయ్ పాల్ రెడ్డి,ఈసా, ఏజాస్,రాజు, సకినల శివ కుమార్,వరుణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకే మన ఓటు...







## ఆర్మూర్ నియోజకవర్గంలో గెలుపు దిశలో కాంగ్రెస్...

## కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి..

## ఎక్కడికెళ్లినా మంగళహారతులతో ఘన స్వాగతం పలికి మహిళలు...

నిజామాబాద్, నవంబర్ 19(సూర్య న్యూస్)

ఆర్మూర్ మండల కేంద్రంలోని జండా గల్లి టీచర్స్ కాలనీ, 31 36 వార్డులలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా భారీ ఎత్తున మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో జెండా గల్లి టీచర్స్ కాలనీ యువకులు మహిళలు వృద్ధులు భారీ ఎత్తున పాల్గొన్నారు. 31,36 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలిపి, వినయ్ కుమార్ రెడ్డి గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేదం ఖాయమని ఆయన అన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ఎక్కడికి వెళ్ళినా ప్రజల మద్దతు పూర్తిగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశలో ఉందని, ప్రతిపక్ష పార్టీలకు ఓడిపోతామని భయం పుట్టుకుందని ఆయన అన్నారు. టిఆర్ఎస్ బిజెపి రెండు మిత్ర పక్షాలని, వారి నమ్మకూడదని ఒక్క ఓటు కూడా టిఆర్ఎస్ టీఆర్ఎస్ వాళ్లకు వెయ్యొద్దని ఆయన అన్నారు. ఆ రెండు పార్టీలు మిత్రపక్షంలో ఉండి రాష్ట్రంలో పేదల భూములను దోచుకుంటున్నయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ రాగానే 6 గ్యారంటీలైనా మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెల 2500 రూపాయలు, 500 కి గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. గృహలక్ష్మి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, 5 లక్షల రూపాయలు, స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద ప్రతి ఏటా 15000 రైతులకు, కౌలు రైతులకు ఇస్తామని, అలాగే వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000, అలాగే వరి పంటకు 500 బోనస్ ఇస్తామని తెలిపారు, చేయూత పథకం కింద 57 సంవత్సరాలు నిండిన, అర్హత ఉన్న వృద్ధులు అందరికీ నెలవారి పింఛన్ 4000 రూపాయలు ఇస్తామని, అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా కింద పది లక్షల రూపాయలు ఇస్తామని, ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే ఎక్కడైనా ఏ హాస్పిటల్ అయినా వెళ్లొచ్చని అన్నారు.

యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఇస్తామని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను కూడా కచ్చితంగా అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. గ్రూప్ 1 ఉద్యోగం కోసం తేదీలతో సహా నోటిఫికేషన్లు ఇచ్చామని ఆయన అన్నారు. ఈ ప్రచారంలో భారీ ఎత్తున మహిళలు,యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.